SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

# ఎర్రమట్టి దిబ్బల్లో వైసీపీ విధ్వంసం

★ వారసత్వ సంపదగా ఉన్న ఎర్ర మట్టి దిబ్బల రూపురేఖలు మార్చేస్తున్నారు
★ ప్రకృతి వనరుల దోపిడీయే వైసీపీ లక్ష్యం
★ ఉత్తరాంధ్రను ఖాళీ చేయడమే వైసీపీ అసలు ఉద్దేశం
★ ఎర్రమట్టి దిబ్బల చుట్టూ బఫర్ జోన్ ఏర్పాటు చేసి, ఫెన్సింగ్ వేయాలి
★ ఎర్రమట్టి దిబ్బల ఆక్రమణలను పరిశీలించిన అనంతరం మీడియాతో శ్రీ పవన్ కళ్యాణ్

‘వారసత్వంగా వచ్చిన ప్రకృతి సంపదను రక్షించాలని, దాన్ని భావి తరాలకు భద్రంగా అందించాలని ఈ వైసీపీ నాయకులకు లేదు. కనిపించిన మేరకు ప్రకృతి వనరులను దోచుకోవడం, దాని నుంచి వచ్చే సొమ్ములను దాచుకోవడం మాత్రమే తెలుసు. గతంలోనూ ఈ వైసీపీ ముఠా తెలంగాణలో సహజ సిద్ధమైన శిలా సంపదను దోచుకుంది. కర్నూలు విమానాశ్రయం పక్కనున్న విలువైన సహజ సంపదను దోచేశారు. కంటికి కనిపించిన ప్రతి సంపదను కొల్లగొట్టడం వైసీపీ నైజంగా మారింద’ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. భీమిలి నియోజకవర్గంలో సహజ సిద్ధంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలను విధ్వంసం చేస్తున్న వైనాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ పర్యటనలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంట పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఉన్నారు. ఎర్ర మట్టి దిబ్బలను పరిశీలించిన అనంతరం అక్కడే మీడియా ప్రతినిధులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “సుమారు 20 వేల సంవత్సరాల క్రితం ఎంతో సహజ సిద్ధంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సైతం దేశ వారసత్వ సంపదగా గుర్తించింది. 262 ఎకరాలను వారసత్వ సంపదగా గుర్తించి దీనిని కాపాడుకోవాలని సూచించింది. దక్షిణాసియాలో కేవలం తమిళనాడు, శ్రీలంక తర్వాత ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే ఈ వారసత్వ సంపద ఉంది. ప్రకృతి ప్రసాదితంగా దీనిని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి.

★ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే

ఇంతటి కీలకమైన వారసత్వ సంపదను ఆనుకొని ఇప్పుడు రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి, ఎర్ర మట్టి దిబ్బల స్వరూపాన్ని మార్చేయాలని చూడడం దుర్మార్గం. చుట్టూ ఉన్న ఎన్నో చెట్లను సైతం నరికేశారు. ఆస్తులను రక్షించాల్సిన వీఎంఆర్డీఏ సైతం ఎర్రమట్టి దిబ్బలను ధ్వంసం చేసేలా ఇక్కడ ప్రాంతాన్ని చదును చేయడం సరికాదు. ఉత్తరాంధ్రను పూర్తి స్థాయిలో దోపిడీ చేయడం, ఇక్కడున్న అద్భుతమైన సహజ సంపదను కాజేయడానికి వైసీపీ పక్కా ప్రణాళిక వేసింది. దాన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. కచ్చితంగా ఎర్రమట్టి దిబ్బలను ప్రకృతి ప్రసాదిత పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భావితరాలకు ఏం మిగిల్చాం అంటే కచ్చితంగా వారసత్వ సంపద వారికి అందించాల్సిన బాధ్యత నేటి తరంపైన, పాలకులపైన ఉంది. ఎర్రమట్టి దిబ్బలకు కచ్చితంగా బఫర్ జోన్ వదిలి, రక్షణగా పూర్తిస్థాయిలో కంచె వేసి పరిరక్షించాల్సిన బాధ్యత ఉంది. వైసీపీ నాయకులు ప్రకృతి విధ్వంసం మీద పెడుతున్న శ్రద్ధ, ఆంధ్రప్రదేశ్ ప్రజల బాగుపైన పెడితే రాష్ట్రం పురోగతి సాధిస్తుంది.

★ జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ కి ఫిర్యాదు

వేల ఏళ్ల తరబడి ఉన్న ఎర్రమట్టి దిబ్బలు అత్యంత సున్నితమైనవి. వీటికి సమీపంలో ఇష్టానుసారం రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి నిర్మాణాలు సాగిస్తే, ఆ స్వల్ప ప్రకంపనలకు కూడా ఎర్రమట్టి దిబ్బల స్వరూపం మారిపోతుంది. దీనిని పాలకులు గుర్తించి, వెంటనే ఎర్రమట్టి దిబ్బల సమీపంలో చేస్తున్న విధ్వంసాన్ని ఆపాలి. జరుగుతున్న మొత్తం తతంగంపై జనసేన పార్టీ కేంద్ర ప్రభుత్వానికి, అలాగే జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ కు ఫిర్యాదు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ తీరులో మార్పు రాకపోతే భవిష్యత్తులో ఎర్రమట్టి దిబ్బల పరిరక్షణకు జనసేన పార్టీ కచ్చితంగా అన్ని విధాలా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతుంది” అన్నారు.

## త్యాగమూర్తి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి

శతఘ్ని న్యూస్: దేశం కోసమే పుట్టిన మహానుభావులు ఎందరో.. అటువంటి వారిలో మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారిని ప్రముఖంగా చెప్పుకోవచ్చని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైతేనే వందలు వేల కోట్ల ఆస్తులను సంపాదించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజులలో మూడుసార్లు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పని చేసినప్పటికీ చరమాంకంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలోనే తనువు చాలించిన శ్రీ వాజ్‌పేయి గారు గురించి ఏమని చెప్పాలి. అందుకేనేమో ఆయన భారతరత్నగా మనందరి గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని చవిచూసిన శ్రీ వాజ్‌పేయి గారు దేశమే జీవితం అనుకొని బ్రహ్మచారిగానే మిగిలిపోయారు. హిందీ, సంస్కృతం, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం సంపాదించిన ఆయన పాత్రికేయునిగా పని చేస్తూనే రాజకీయాలలో చురుకుగా పాల్గొనేవారు. ఆయన నిర్వర్తించిన పదవులు ఎన్నో. జనతా ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా తన ప్రతిభను చాటుకున్నారు. పార్లమెంటేరియన్ గా ఆయన సుదీర్ఘంగా పని చేశారు. బిజెపీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రిగా ఆయన హయాంలో మన దేశం ఎన్నో విజయాలను చవిచూసింది. రాజస్థాన్ ఎడారిలో అణుపరీక్షలు జరిపి భారతదేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలిపింది ఆయనే. ప్రైవేటు రంగాన్ని పటిష్టపరచటం, దేశంలో అన్ని ప్రాంతాలను కలుపుతూ రోడ్డు రవాణా వ్యవస్థను విస్తరించటం ఆయన సాధించిన విజయాలే. ప్రత్యర్థులు సైతం మెచ్చుకునే ఆయన వాగ్దాటి పార్లమెంటును అబ్బురపరిచేది. విలక్షణమైన ఆయన కవితా ఝరి పామరులను సైతం ఆకట్టుకునేది. ఇంతటి అరుదైన నాయకుడి వర్ధంతి సందర్భాన ఆ మహా నాయకునికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. నా పక్షాన, జనసేన పక్షాన నివాళులు అర్పిస్తున్నానని జనసేనాని పేర్కొన్నారు.

కేంద్ర కార్యాలయంలో నివాళులు

మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి వర్ధంతి సందర్భంగా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నివాళులు అర్పించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ వాజపేయి గారికి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

## ప్రజల మధ్యలో ఘనంగా బొలిశెట్టి పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా మాగంటి కళ్యాణ మండపంలో జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా వర్తనపల్లి కాశి ఆధ్వర్యంలో పడాల అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరము ఊరేగింపు నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా గజమాలతో బొలిశెట్టినీ సత్కరించి ఊరేగింపుగా మాగంటి కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం పుల్లా బాబి, అడపా ప్రసాద్, వర్తనపల్లి కాశి, వెజ్జు రత్నకుమారి, పెనుబోతుల సోమలమ్మ, విష్ణు ప్రియ గరగ, వీరి ఆధ్వర్యంలో మాగంటిలో 62 కేజీ కేక్ కటింగ్ అనంతరం కేశవభట్ల విజయ్, మట్ట రామకృష్ణ, అత్తిలి బాబి, కాజులూరి మల్లేశ్వరరావు, బయసపాలెపు ముఖేష్ లచే శ్రీనివాస్ కి 150 కేజీ లతో పూలాబీషేకం చేశారు. మరియు పలువురు పూలమాలలు వేసి గజమాలలతో సత్కరించారు. అనంతరం జనసేన జిల్లాలో నాయకులు చాగంటి మురళీకృష్ణ, రెడ్డి అప్పలనాయుడు, గుండా జయ ప్రకాష్ నాయుడు, పత్సమట్ల ధర్మరాజు, విడివాడ రామచంద్రరావు పరువులు ఇచ్చేసి శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు. ఇలా ఉండగా తాడేపల్లిగూడెం నుంచి వలవల బాబ్జి, గొర్రెల శ్రీధర్, తెలుగుదేశం ఎక్స్ కౌన్సిలర్ మరియు ముఖ్య నాయకులు, బిజెపి నుంచి ఈతకోట తాతాజీ, భోగి రెడ్డి ఆది లక్ష్మి, బిజెపి ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నుంచి మారం వెంకటేశ్వరరావు, గమని సుబ్బారావు, ఆర్యవైశ్య ముఖ్య ప్రముఖులు, మరియు ప్రముఖ డాక్టర్లు విద్యాసంస్థలు లాయర్లు, బంగారం వర్తక సంఘం, రజకుల సంఘం, మోటర్ యూనియన్, భవన నిర్మాణాల కార్మిక సంఘం, గౌడ సంఘం, వివిధ బీసీల సంఘాలవారు, కాపు సంఘం వారు, ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్, పట్టణ పుర ప్రముఖులు విచ్చేశారు. అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం వివిధ సంస్థలలో బొలిశెట్టి శ్రీనివాస్ అభిమానులు అన్నదాన కార్యక్రమాలు చేశారు. మాధవరం గ్రామంలో కారుణ్య కేర్ సెంటర్ నందు శ్రీనివాస్ అభిమాని 5000 రూపాయల నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కోర్టు వాయిదాకు హాజరైన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: 2020 జనవరి 12వ తేదీన కాకినాడలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న జనసేన శ్రేణులపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడి చేసి అక్రమంగా కేసులు బనాయించిన సంగతి అందరికీ విదితమే. ఆ కేసుల నిమిత్తం కాకినాడ జిల్లా కోర్టు వాయిదాకు బుధవారం జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ హాజరయ్యారు. నాలుగు సంవత్సరాలనుండి కోర్టు వాయిదాలకు న్యాయస్థానాలపై ఉన్న గౌరవంతో హాజరువుతున్నామని పంతం నానాజీ తెలిపారు.

## కదిరి పట్టణంలో మెగా రక్తదాన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: ధర్మవరం: అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి, అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలో భాగంగా కదిరి పట్టణంలో ఏపీ ఎన్జీవో హోం నందు బుధవారం మెగా రక్తదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డా. హుస్సేన్, ముస్వర్, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జీ శ్రీవాణి, విశిష్ట అతిథిగా కర్ణాటక రాష్ట్ర యూత్ లీడర్ మంజునాథ రాయల్ విచ్చేసి మెగాస్టార్ చిరంజీవి మంచితనం గురించి ఆయన సేవా కార్యక్రమాల గురించి, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం ప్రజా క్షేమం కోసం విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు వారి సేవా స్ఫూర్తితో మెగా అభిమానులు వారి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని మెగా బ్లడ్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి రక్త దాతలే నిజమైన దేవుళ్ళు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెగా సీనియర్ అభిమానులు, అఖిల భారత చిరంజీవి యువత ధర్మవరం నియోజక వర్గం అధ్యక్షులు కడపల సుధాకర్ రెడ్డి, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్, జయ వర్ధన్, హరి బాబు, చక్రి, కార్తిక్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి ఆర్థిక సహాయం చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం: పూసపాటిరేగ మండలం, వెల్దూరు గ్రామానికి చెందిన యువకుడు జీరు శివకు రెండు కిడ్నీలు పాడయ్యాయి. చాలా పర్యాయాల డయాలసిస్ చికిత్స అనంతరం వైద్యులు తనకు కిడ్నీ మార్పిడి అత్యవసరమని తెలిపారు. దాంతో వేరే దారి లేక ఆర్థికంగా వెనుకబడిన తనకు తన తండ్రి కిడ్నీ ట్రాన్సప్లాంటేషన్ చేసారు. వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ తరపున మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ), సీనియర్ నాయకులు బూర్లె విజయశంకర్ చేతులమీదుగా 20వేల రూపాయలు ఆ యువకునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి కారి అప్పలరాజు, సీనియర్ నాయకులు కొయ్య ఎల్లయ్య రెడ్డి కంబాపు పోతయ్యరెడ్డి, తోటరెడ్డి, లక్ష్మణ్, కొలచిన రమేష్, మాదేటి ఈశ్వరరావు, జానకిరామ్, బీరక నరేష్, దనుంజయ, దేశెట్టి వంశీకృష్ణ, జగదీష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ప్రజా సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారం కోసం ఆయన చొరవ చూపిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా ప్రజలను కలిసి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే మంచి పనులను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన 34వ వార్డులో పర్యటించారు. వార్డులోని నవ వధువు హరికకు బంగారు తాళిబొట్టు, పట్టు బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు అంతా మంచి జరుగుతుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసమే ఆయన ఎప్పుడు ఆలోచిస్తూ ఉంటారని తెలిపారు. ఆయన నేతృత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అది ఒక బాధ్యతగా భావించి ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల సాధనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణ నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నీలం రాజు, వాసుపల్లి నరేష్, ప్రసాద్, గురుమూర్తి, సతీష్, కుమారి, జనసేన యువనాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్, నవ వధువు తల్లిదండ్రులు లక్ష్మి, వీరాజు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

## సీతానగరంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజవర్గం: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన కుటుంబసభ్యుల భద్రత కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ కార్యక్రమం సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో బుధవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న కుటుంబాలను కలిసి వారికి స్వయంగా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నల్లగొండ గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

రాజానగరం, సీతానగరం మండలం, నల్లగొండ గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి దంపతుల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. బుధవారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన కుటుంబ సభ్యుల భద్రత కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ కార్యక్రమం నల్లగొండ గ్రామంలో జరిగింది. బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి దంపతులు సభ్యత్వం తీసుకున్న వారికి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమమని, దేశంలో ఏ పార్టీ కూడా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించలేదని, కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి వారి కుటుంబాలకు అండగా నిలిచే మహోన్నతమైన కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం నాయకులు, నల్లగొండ గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన శ్రీమతి బత్తుల

రాజానగరం నియోజకవర్గం: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన కుటుంబసభ్యుల భద్రత కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం రఘునాథపురం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న కుటుంబాలను కలిసి వారికి స్వయంగా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## చక్రద్వారబంధం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

రాజానగరం నియోజకవర్గం: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన కుటుంబసభ్యుల భద్రత కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ కార్యక్రమం చక్రద్వారబంధం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న కుటుంబాలను కలిసి వారికి స్వయంగా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రద్వారబంధం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రఘుదేవపురంలో క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన శ్రీమతి బత్తుల

రాజానగరం నియోజవర్గం: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన కుటుంబసభ్యుల భద్రత కోసం చేపట్టిన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం రఘుదేవపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకున్న కుటుంబాలను కలిసి వారికి స్వయంగా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘుదేవపురం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నిడిగట్లలో పలు కుటుంబాలకు శ్రీమతి బత్తుల పరామర్శ

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: కోరుకొండ మండలం, నిడిగట్ల గ్రామంలో జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మేడిశెట్టి శివరాం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు చెందిన పూసల వీరబాబు, చవ్వాకుల వెంకన్న దొర, సుంకర శ్రీను, దాడి శివ, బండారు రామకృష్ణ, అడబాల సూరిబాబు, జోళ్ల రాంబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిడిగట్ల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

## ముమ్మిడివరం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: జనసేన పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ముమ్మిడివరం మండలం, క్రాప చింతలపూడి గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన మాదాల సురేష్ కుటుంబ సభ్యులను, చిప్పలపాలెం గ్రామంకు చెందిన ఇటీవల మరణించిన కలిదిండి తేజ వర్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. అనంతరం ముమ్మిడివరం రెడ్డివారిపాలెం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన రెడ్డి ధనరాజు కుటుంబ సభ్యులను, అనంతరం గాడిలంక గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన అబ్బిరెడ్డి సూర్యకాంతం కుటుంబ సభ్యులను మరియు గాడిలంక గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన మహాదశ నాగవేణి కుటుంబ సభ్యు లను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జక్కంశెట్టి పండు, ముమ్మిడివరం మండల అధ్యక్షులు గొలకోటి వెంకటేశ్వరరావు, పితాని రాజు, దూడల స్వామి, మాదాల శ్రీధర్, మాదాల మనీష్, పెన్నాడ శివ, వంగా సీతారాం, గనిశెట్టి శివ, రాయపురెడ్డి రవి, మహాదశ రామ్ సాయి, మొదలగు వారు పాల్గొన్నారు.







## చెయ్యేరు గ్రామంలో పలువురిని పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం: కాట్రేనికోన మండలం, చెయ్యేరు గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన బసవా రత్నంకాపు కుటుంబ సభ్యులను, చెయ్యేరు జల్లగుంట గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సూదా రాముడు కాపు కుటుంబ సభ్యులను, చెయ్యేరు కాలవ గట్టుకు చెందిన ఇటీవల మరణించిన పోలిశెట్టి సత్యవేణి కుటుంబ సభ్యులను, చెయ్యేరు గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన నవుండ్రు చందర్రావు, నవుండ్రు మణి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండల కమిటీ సభ్యులు మరియు చెయ్యేరు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురిని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురిని జనసేన పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ బుధవారం పరామర్శించారు. ఐ పోలవరం మండలం, పశువుల్లంక గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన సలాది సతీష్ ను, మురమళ్ల కొత్త కాలనీకు చెందిన ఇటీవల మరణించిన గొర్రెల మన్యం (కొండ) కుటుంబ సభ్యులను, అదేవిధంగా గుత్తిని దీవి గ్రామానికి చెందిన ఇటీవల మృతిచెందిన గాలి చిట్టిబాబు కుటుంబ సభ్యులను, గుత్తెనదీవి గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సాధనాల సన్యాసిరావు (బాబురావు) కుటుంబ సభ్యులను, జి. వేమవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన రాయపు రెడ్డి సత్యనారాయణ కుటుంబ సభ్యులను మరియు జి.వేమవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన నల్లా అన్నవరం కుటుంబ సభ్యులను జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ దాని బాలకృష్ణ పరామర్శించి ఓదార్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023




## ఏ.పి స్టేట్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2023లో సత్తా చాటిన కోనసీమ కుర్రోడు

శతఘ్ని న్యూస్: విశాఖపట్టణం, విశాఖపట్టణం కేంద్రంగా ఈ నెల 13వ తేదీన గాజువాకకు చెందిన పవర్ జిమ్ వారు నిర్వహించిన ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2023లో 74 కేజీల విభాగంలో డెడ్ లిఫ్టింగులో కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన మోరం నాగేంద్ర సాయి 175 కేజీలను ఎత్తి తృతీయ స్థానంలో నిలబడి కాంస్య పతకాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పవర్ జిమ్ వారు మోరం నాగేంద్ర సాయికి కాంస్య పతకాన్ని మరియు సర్టిఫికేట్ ను అందజేయడం జరిగింది. కాంస్యం సాధించిన మోరం నాగేంద్ర సాయిని పలువురు ప్రశంసించడం జరిగింది.

## జీడి రైతుల ధర్నాకు జనసేన మద్దతు

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజవర్గం: కవిటి మండల హెడ్ క్వార్టర్లో జరిగిన ఉద్దానం జీడి రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ లక్ష సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా జీడి రైతుల కన్వీనర్ మరియు రైతు సంఘం సభ్యులు చేస్తున్న ధర్నాలో మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరిబెహేరా, కుసుంపురం జనసేనపార్టీ సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్ కుమార్, జనసేన నాయకులు బడగల రామకృష్ణ, బల్లెడ ప్రవీణ్, బడగల దేవరాజు, ప్రవీణ్ బెహేరా, జుత్తు చలపతి, రాజశేఖర్ మాస్టర్, వాసు మరియు బీజేపీ నాయకులు నల్లాన నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో బాగస్వాములై ఉద్దానం జీడి రైతులకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని కోరారు.

## వంతులు వారి సాగునీరు విడుదల రైతులకు నష్టం: రాయపూడి

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: రేపటినుండి మొదలు అయ్యే వంతులు వారి సాగునీరు విడుదల రైతులకు నష్టమని జనసేన జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నిన్న నీటిపారుదల శాఖ అధికారులు ఒక ప్రకటన చేసినారు. తీవ్ర వర్షా భావ పరిస్థితుల వలన మరియు ఎగువన కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని శ్రీశైలం, నాగార్జున సాగర్ మరియు పులిచింతల ప్రాజెక్టులలో సరిపడా నీటి నిల్వలు లేనందువలన ప్రకాశం బ్యారేజ్ నుండి కే.ఈ.బి (కరువు) కాలువకు పూర్తి స్థాయిలో నీటి విడుదల కానందువలన (పూర్తి స్థాయి నీటి విడుదల 1950 సి/ఎస్ అయితే కేవలం 1100 సి/ఎస్ మాత్రమే వదులుతున్నారు) నాగాయలంక మరియు కోడూరు సెక్షన్ల పరిధిలోని 70,000 ఎకరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి నివారణకు పై అధికారుల ఆదేశానుసారం మరియు మన రైతులందరి సహకారంతో వంతుల వారి విధానము అమలు పరుచుటకు తీర్మానించినాము, అనే విషయం చాలా బాధాకరం. ఈ కార్యాలయ పరిధిలోని శ్రీకాకుళం, చల్లపల్లి మరియు మోపిదేవి సెక్షన్ల పరిధిలో కూడా అంతర్గత వంతుల వారీ విధానం ఇప్పటికే అమలులో ఉన్నది అనే విషయం సరిఅయినది కాదు. అలాగే యిందుమూలంగా దివి సీమ ప్రాంత రైతాంగానికి తెలియ పరచునది ఏమనగా మళ్ళీ విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండే వరకు అందుబాటులో వున్న నీటి లభ్యతతో అందరికీ సమ న్యాయం చేయాలనే ప్రయత్నంలో భాగంగా ఆగస్టు 17వ తారీఖు నుండి అనగా గురువారం ఉదయం 6.00 గంటల నుండి అవనిగడ్డ ప్రధాన రెగ్యులేటర్ వద్ద నుండి నాగాయలంక సెక్షన్ కి 3-1/2 రోజులు కోడూరు సెక్షన్ కి 3-1/2 రోజులు వంతులు వారీ విధానం అమలు పరచుటకు నిర్ణయించినాము, అనే మాట రైతులకు నష్టం జరుగుతుంది. ముందుగా నాగాయలంక సెక్షన్ కి వంతు విధానం అమలవుతోంది. అందువలన రైతులందరూ మీ యొక్క సహాయ సహకారాలు అందించి అందుబాటులో వున్న నీటిని వృధా చెయ్యకుండా నిలువ కట్టుకుని సాగు చేసుకుంటారని ఆశిస్తున్నాము అనే మాట అధికారులు నిరలక్ష్యంగా భావించాలి. ఎందుకు అంటే లక్షలు కొద్దీ క్యూసిక్కులు నీరు సముద్రం పాలు కావటం, ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్ట్ పై ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవటం వలన ఈ రోజున ఈ పరిస్థితి వచ్చింది. గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు రైతులు సాగునీరుకు ఇబ్బంది పడకుండా పట్టిసీమా నుండి సాగునీరు విడుదల చేసినారు. ఇప్పుడు కుడా ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకుని పట్టిసీమా ద్వారా సాగునీరు అందించాలి అనీ జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము. ప్రస్తుతం ఎండలు బాగా వేస్తున్నాయి ఇలాంటి పరిస్థితి లో వంతులు వారి సాగునీరు విడుదల అనేది మంచి పద్ధతి కాదు, ప్రభుత్వం, అధికారులు సాగునీరు విషయంలో ముందు జాగ్రత్తలు తీసుకోక పోవటం వలన ఈరోజున రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం అధికారులుస్పందించి దయచేసి వంతులు వారి విధానం పెట్ట వద్దు అనీ రైతులు తరుపున జనసేన పార్టీ తరుపున కోరుచున్నామని రాయపూడి పేర్కొన్నారు.

## కాలినడకదారిలో ఇరు వైపుల కంచె ఏర్పాటు చేయాలి: తులసి ప్రసాద్

శతఘ్ని న్యూస్: పూతలపట్టు: కొద్దిరోజుల క్రితం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తన వారితో కలిసి నడకదారిన వెళ్లిన ఒక చిన్నారి క్రూర మృగాల బారినపడి మృతి చెందడం చాలా బాధాకరం అని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని ప్రార్థిస్తున్నాను. ఈ విషయమై తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యం ప్రవర్తిస్తున్న తీరు చాలా దురదృష్టకరం. కాపాడుకోలేకపోయిన ప్రాణానికి వెలకట్టడం కంటి తడుపు చర్యగా భావిస్తున్నాం. దేవస్థానం యాజమాన్యం భక్తుల రక్షణ గురించి ఏమాత్రం ఆలోచన చేయకుండా, ఒక చేతి కర్రలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉన్నది. కాలినడక కొంత సమయం తర్వాత సురక్షితం కాదని, చిన్నపిల్లలకు ప్రవేశం లేదని రకరకాల వార్తలు వింటున్నాం, ఏదో పథకం ప్రకారం భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నట్టుగా ఆలయ యాజమాన్య చర్యలు ఉన్నాయి. భక్తుల సౌకర్యార్థం కాలినడకదారిలో ఇరు వైపుల కంచెను ఏర్పాటు చేసి, రక్షణగా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి భక్తుల మనోధైర్యాన్ని పెంచాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ కోరారు.

## దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో అమ్మిశెట్టి వాసు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: విజయవాడ: ఆగస్టు 16 జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు పుట్టినరోజు సందర్భంగా దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మిశెట్టి వాసు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ అధ్యక్షురాలు దోమకొండ మేరీ, జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పోతిరెడ్డి అనిత, తూర్పు నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి తిలక్, రామాయణపు కోటి, వి.హరి ప్రసాద్, పోతిరెడ్డి రమణ, చందు శివరామకృష్ణ, మాకినేని నీరజ, పాశం సుజాత, 7వ డివిజన్ నాయకులు, పెళ్లూరి ఉమామహేశ్వరరావు, మొగదల సుజాత రావు, సాయి మోహన్, భాస్కర్, శేఖర్, మధు, నరేష్, నరేష్, వెంకట్ రెడ్డి, 6వ డివిజన్ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నర్సంపేట పోలీస్ అధికారులను కలిసిన జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: నర్సంపేట నియోజవర్గం: ఇటీవల నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పుప్పాల తిరుమల్, సిఐ సుంకరి రవికుమార్, ఎస్సైలు శీలం రవి యాదవ్ మరియు వలిశెట్టి చరణ్ లను జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివ కోటి యాదవ్ మరియు మండల నాయకులు గౌరపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల బోకే, డైరీలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివకోటి యాదవ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జనసేన పార్టీ పోలీసులకు తమ వంతుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. అలాగే తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు తోడ్పాటు అందించాలని ఏసిపిని, ఇతర అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఒర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, షేక్ హుస్సేన్ పాషా, ఎల బోయిన డేవిడ్ రాజ్ లు పాల్గొన్నారు.

## టీమ్ పిడికిలి పోస్టర్లు ఆవిష్కరించిన మత్స్య పుండరీకం

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రలో జనసేన ఆధ్వర్యంలో టీమ్ పిడికిలి పోస్టర్లు పార్వతీపురం మన్యం జిల్లా టీమ్ పిడికిలి కోఆర్డినేటర్ బుధవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం ఆవిష్కరించారు. మీ మీ నియోజక వర్గం మండలాలు, వివిధ గ్రామాల్లో కి వెళ్లి ఆటోలకి, జనసమూహం ఉన్న ప్రాంతాల్లో ఈ పోస్టర్లు అతికిఒచాలని మత్స పుండరీకం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టీమ్ పిడికిలి మండల కోఆర్డినేటర్లు కర్నేన సాయి పవన్, నందివాడ పండు, ఉదయాన చరణ్, కంటు రాంబాబు, కె ప్రసాద్, జి లోకేష్, మజ్జి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పుస్తకాన్ని ఆవిష్కరించిన రేపాక ఇందు



శతఘ్ని న్యూస్: గాజువాక, గాజువాకకు చెందిన అఖండ దివ్యాస్త్రం నాగు ఆగస్టు 15 భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకుని దివ్యాస్త్రం నాగు వ్రాసిన జనసేన పుస్తకాన్ని ఆయన కుమార్తె రేపాక ఇందు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రేపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పుస్తకాని శరవేగంగా ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తానని తెలిపారు. గతంలో ఆయన వ్రాసిన 4 పుస్తకాలను ముద్రించి ఉచితంగా ప్రచురించిన విషయం తెలిసినదే.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 18 ఆగస్టు 2023




## సాలూరు జనసేనలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గం, మెంటాడ మండలంలో బుధవారం సుమారు 300 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే అందరికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి విజయనగరం అసెంబ్లీ ఇంచార్జి పడాల అరుణ గజపతినగరం నియోజకవర్గం జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## యూకే జనసేన ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: లండన్, భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూకే జనసేన సావ్వె ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా లండన్ నగరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. లండన్ నగరంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివ కుమార్ మేకా, చందు సిద్దం, అశోక్ మాజేటి, శంకర్ సిద్దం, జోజిబాబు గుబిలి, కళ్యాణ్ వడ్డి, హనీష్ కుమార్, సౌమ్య కసరాల, వివేక్, వీర మహిళలు మరియు జనసైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జనసేన కంప్లైంట్ పై కేసులు నమోదు చేయాలి

శతఘ్ని న్యూస్: పార్వతీపురం: జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన కంప్లైంట్ పై కేసులు పెట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బాబు పాలూరుతోపాటు జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, గార గౌరీ శంకర్, ఖాతా విశ్వేశ్వరరావు, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు హోలినాయుడు, బంకురు రమేష్, శంకర్రావు, పవన్ , సీమల సతిష్ తదితరులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసి ఇటీవల బలిజిపేట మండలం బల్లి గ్రామంలో చోటుచేసుకున్న వైసీపీ, జనసేన పార్టీ నాయకులు మధ్య జరిగిన గొడవపై చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన గొడవలో వైసీపీ వాళ్లు ఇచ్చిన కంప్లైంట్ పై జనసేన పార్టీ నాయకులు పై కేసులు నమోదు చేశారని, అదే జనసేన పార్టీ నాయకులు వైసిపి వాళ్ళు పై ఇచ్చిన కంప్లైంట్ ను పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మధ్య జరిగిన గొడవలో కేవలం అధికార పార్టీ ఇచ్చిన కంప్లైంట్ పై కేసులు నమోదు చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు ఇచ్చిన కంప్లైంట్ పై కేసులు నమోదు చేయడం లేదని అన్నారు. అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతిని ప్రశ్నిస్తుంటే జనసేన పార్టీ నాయకులు, జనసైనికులపై పోలీసు భూతాన్ని చూపి భయపెడుతున్నారన్నారు. అలాగే చదువుకున్న వారిని కావాలనే కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కొంకిడివరం తగాదాను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త జనసైనికుడు వంగల దాలి నాయుడు సెల్ఫోన్ నేలకు కొట్టి బూతులు తిట్టిన సందర్భంలో ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు కనీసం పట్టించుకోలేదని, కనీసం ఆయన్ని స్టేషన్కు పిలిపించే ధైర్యం చేయలేదన్నారు. కొంతమంది పోలీసు అధికారులు, సిబ్బంది అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్నారని జిల్లాలో ఆ పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులకు ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఇకపై సమస్యలు అడిగేటప్పుడు ఒకరు వీడియో తీయాలని సూచించారు. ఈ విషయమై జనసైనికులు మాట్లాడుతూ వీడియోలు తీస్తుంటే సెల్ ఫోన్లు లాక్కుంటున్నారని ఆవేదన చెందారు. ఇకపై అధికార పార్టీ నాయకులు ఆగడాలకు చెక్ చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: రాజోలు మండలం, చింతలపల్లి గ్రామంలో బుధవారం కీ||శే కల్వకొనలు సీతారామాంజనేయలు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, రాజోలు వైస్ మండల అధ్యక్షులు ఇంటిపల్లి ఆనంద రాజు, కాండ్రేకుల వెంకటేశ్వరరావు పరామర్శించారొ. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

శతఘ్ని న్యూస్:పాలకొండ నియోజకవర్గం,అన్నిరాజకీయపార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు మరియు నాలుగు మండలాల తహశీల్దార్లు, డీటీలు ఎన్నికల ఆపరేటర్ల సమావేశం సీతంపేట ఐటిడిఏ పివో కల్పన కుమారి మేడం సమావేశంలో పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పివో మేడం కల్పన కుమారి మాట్లాడుతూ ఓటరు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని మరియు ఇంటింటికి చేపడుతున్న ఓటరు సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. ఓటర్ల సర్వేను వేగవంతం చేసేలా బి.ఎల్.ఓలకు ఆదేశాలు ఇస్తామని అన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు, మరణించిన వారి పేర్లు తొలగించడం, పోలింగ్ బూత్ లను సరిచేయడం, వేరే రాష్ట్రాలకు చెందిన వారి ఓట్లు తొలగించడం వంటివి చేసేటప్పుడు నిబంధనల ప్రకారం చేస్తామని అన్నారు. అదే విధంగా వివిధ రాజకీయ పార్టీలు చెప్పిన అంశాలను పరిశీలిస్తామని అన్నారు. కొత్త పంచాయతీలకు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. బోగస్ ఓట్లు తొలగిస్తామని అన్నారు. ఒకే ఇంటి నంబర్ మీద ఎక్కువ ఓట్లు ఉన్న అంశాన్ని పరిశీలించి వాటిని కూడా తొలగిస్తామని అన్నారు. సరిగా కనిపించని ఓటర్ల ఫోటోలను కూడా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున జనసేన జానీ, పోరెడ్డి ప్రశాంత్, జామి అనిల్, సవర సింహాద్రి, సవర గణేష్, దినేష్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ వి ఆర్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: వేమూరు నియోజకవర్గం: చుండూరు మండలం, ముస్నంగి వారి పాలెంలో యాజలి గుడికి వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి మరణించిన ఎస్ ఎల్ వి ఆర్ ప్రసాద్ కుటుంబాన్ని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో చుండూరు మండల ప్రెసిడెంట్ అమ్మిసెట్టి శ్రీరామ్ మూర్తి మరియు చేబ్రోలు మండల ప్రెసిడెంట్ చందు శ్రీరాములు జిల్లా కార్యదర్శి మేకల రామయ్య యాదవ్, నారదాసు రామచంద్ర ప్రసాద్, నెల్లూరి రాజేష్ మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

## ఎమ్మెల్యే బడుకొండ దత్తత గ్రామమైన బొడ్డవలసలో జనసేన పాగా!

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: డెంకాడ మండలంలోని ఎమ్మెల్యే బడుకొండ దత్తత గ్రామమైన బొడ్డువలస పంచాయతీలో జనసేన పార్టీ రోజుకు చాప కింద నీరులా విస్తరిస్తుంది. అధికార పార్టీకి చెక్ పెట్టే విధంగా, అసమ్మతిగా ఉన్న అధికార పార్టీ నాయకులను కలుపుకొని జనసేన ముందుకు వెళుతుంది. లోకం మాధవి దూకుడికి తాళలేక అధికార పార్టీ నాయకులు ఆలోచనలో పడ్డారు. డెంకాడ మండలంలోని బడ్డువలస పంచాయతీలో, లోకం మాధవి జనసేన పార్టీ ఆత్మీయ సభ ఏర్పాటు చేసి, అధికార వైసీపీ సర్పంచ్ ఎర్ర శ్రీను ప్రధాన అనుచరులు అయిన కోరాడ అప్పారావు, కోరాడ గౌరీ, చందాక గోపి, గేద్ద అప్పలరాజు, రమేష్, ఎర్ర సాయి, సుమారు మరో 50 మంది అలాగే మిగతా పంచాయతీలు అయిన మోపాడ, డి తాళ్లవలస నుండి ముఖ్య నాయకులు అట్టాడ నాగరాజు కంది తతి నాయుడు, కంది బంగారయ్య సుమారు 30 గ్రామం నుండి శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన కండువా కప్పుకున్నారు. కోరాడ అప్పారావు మాట్లాడుతూ అధికార వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలోకి చేరడానికి ముఖ్య కారణం శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు అలాగే తప్పు చేస్తే ప్రశ్నించే నైజం ఉన్న నాయకత్వ లక్షణాలు, అలాగే స్థానికంగా ఉన్న శ్రీమతి లోకం మాధవి గారి నాయకత్వం చూసి జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వం ప్రజలకు కష్టాలు మిగిల్చిందని అన్నారు. లోకం మాధవి మాట్లాడుతూ.. బొడ్డవలస గ్రామ ప్రజలు ఎవరికి భయపడవలసిన అవసరం లేదని తమకి అండగా జనసేన పార్టీ ఉంటుందని, తనకి ప్రజలందరూ ఒక అవకాశం ఇవ్వాలని నియోజకవర్గాన్ని ఒక మహానగరంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటానని పరిశ్రమలు తెచ్చి యువతకి ఉపాధి కల్పిస్తానని ప్రజలకు తెలియజేశారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను తెచ్చి ఉద్యోగాలు వేరే వారికి ఇచ్చి కాలుష్యం మనకి మిగిల్చారని మండిపడ్డారు. ప్రజలందరూ తనకి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో చేపట్టబోయే మొట్టమొదటి కార్యక్రమం ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కులాయి అని అలాగే చదువుకున్న ప్రతి యువతీ యువకులకు పరిశ్రమంలో ఉద్యోగాలు రూపకల్పన చేస్తానని, బొడ్డువలస గ్రామ ప్రజలు సమస్య సర్వే నెంబర్ 8 ను తాను పరిష్కరిస్తానని తమ పంచాయితీలో అభివృద్ధికి దోహదపడతానని మాటిచ్చారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాటలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అని విమర్శించారు. జగనన్న కాలనీలు పెద్ద మోసమని ఎక్కడో ఊరి చివర స్మశానాలు మరియు ప్రాంతాల్లో పేద ప్రజలకు స్థలాలు కేటాయించడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోరాడ అప్పారావు, కోన శివ, కుమార్ డెంకాడ సీనియర్ నాయకులు పైలాశంకర్, అట్టాడ ప్రమీల, బత్తుల రామారావు, పిల్ల నాని, రమేష్.. కె రమేష్ భోగాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, భోగాపురం సీనియర్ నాయకులు పల్లా రాంబాబు, పల్లంట్ల జగదీష్ జోగారావు, పూసపాటి రేగ మండలం సీనియర్ నాయకులు గుడివాడ జమ రాజు మరియు తదితర నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రాచమల్లు నోరు అదుపులో పెట్టుకో: తాతంశెట్టి నాగేంద్ర

శతఘ్ని న్యూస్: రైల్వేకోడూరు: కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర హెచ్చరించారు. బుధవారం నాగేంద్ర విలేకరులతో మాట్లాడుతూ.. తాను ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి, మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారిని కించ పరుస్తూ ఒక బజారు మనిషి లాగా మాట్లాడడం తగదన్నారు. ప్రొద్దుటూరు నగరానికి ఈయన పొడిచింది ఏమీలేదని, నవరత్నాలు లాగే ఈయన నవదందాలు పేరుతో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. గుట్కా, ఖైని, గంజాయి, మద్యము, క్రికెట్ బెట్టింగ్, ఇసుక మొదలగు అన్ని దందాలు చేసే ఎమ్మెల్యే గా ఘనత సాధించారని ఎద్దేవా చేసారు. పవన్ కళ్యాణ్ ఇంకో రెండు పెళ్లిళ్లు చేసుకోవాలని, అతను మగవాళ్ళను ఆడించలేడు, ఆడవాళ్ళను మాత్రమే అనే కించపరిచేలా మాట్లాడిన మీరు మైక్ ల ముందుకొచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడారుగా ఇంతకీ మీరు ఆడ, లేక మగనా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కనీసం ఎమ్మెల్యే ఇసుక దందా రికార్డ్ అవుతుందని పోలీసు సీసీ కెమెరాలు కూడా పని చేయకుండా చేసిన అవినీతి మీది అని తెలిపారు. మీరు గంభీరంగా పలికిన మార్కెట్టు, ఒకచేత్తో బేగం, ఒకచేత్తో పట్ట, రామేశ్వరం నుఒచి థర్మల్ రోడ్, పాల కేంద్రము, టెక్స్టైల్ హబ్, ఏమయ్యాయి వాటి మీద మీప్రతాపం చూపమన్నారు. పోలీసు అధికారులు, రిజిస్టర్ లాంటి అధికారులు ప్రొద్దుటూరు నగరానికి రావాలంటే నలభై నుండి యాభై లక్షలు రేటు కట్టిన వ్యక్తి రాచమల్లు గారు అని ఘాటుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ గారిపై అనవసరంగా నోరు పారేసుకుంటే మీ నేర చరిత్ర జిల్లాలో ప్రతి ఇంటికి బుర్రకథ లా వినిపిస్తామన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకోవాలని హితవు పలికారు.

## గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: మదనపల్లి: జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు వాలెంటీర్స్ కు అందజేయడం జరిగింది. కిట్లలో పవన్ కళ్యాణ్ మనోగతం బుక్, జనసేన బ్యాగ్, గాజు టీ గ్లాసు, నోట్ బుక్ మరియు జనసేన పార్టీ ఐడి కార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపును అందుకొని మదనపల్లి నియోజకవర్గంలో 3000 లకు పైగా జనసేన పార్టీ క్రియా శీలక సభ్యులు స్వచ్ఛందంగా చేరడం చాలా సంతోషంగా ఉందని అని, ఇటు టిడిపి పార్టీ కానీ ఇతర పార్టీలు కానీ 3000 పైగా సభ్యత్వాలు నమోదు చేసిన దాఖలాలు లేవని అన్నారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లి నియోజకవర్గం మొట్ట మొదటి స్థానంలో ఉందని, దీనికి కారణం అయిన ప్రతి ఒక వాలంటీర్ కు, ప్రతి ఒక సభ్యులకు పేరుపేరునా మదనపల్లి జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోయే ఎన్నికల్లో మా నాయకుడు వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ గా ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నారో అదేవిధంగా మేము కూడా మదనపల్లిలో వైసీపీ విముక్త ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదంతో మదనపల్లిలో జనసేనికులు అంత వైసీపీని రాబోయే కురుక్షేత్రంలో మట్టి కరిపించి మదనపల్లి నియోజకవర్గాన్ని గెలిపించి పవన్ కళ్యాణ్ కి కానుకగా ఇస్తామని తెలియజేశారు. నియోజకవర్గాలు జాగీరా లేక ఇది ప్రజాస్వామ్యమా? లేక ఇంకా ఏ ప్రతి పక్ష పార్టీ లు ఉండకూడదా? ప్రోగ్రాంలు చేయకూడదా? మొన్న జరిగిన టిడిపి పార్టీ పైన అంగల్లు, పుంగనూరులో కొంతమంది ఆకతాయిలతో రాళ్లను విసరడం వారి పైన జరిగిన దాడులను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, ఐటీ ప్రధాన కార్యదర్శి రాజేష్ కుమార్, గడ్డం లక్ష్మీపతి, లక్ష్మి నారాయణ, సనా ఉల్లా, కుమార్, గండి కోట లోకేష్, కుమార్, జంగాల గౌతమ్, ప్రసాద్, క్రాంతి, నవాజ్, శేఖర తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో నూతనంగా వీరమహిళలు చేరటం చాలా సంతోషకరం: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు: ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో నూతనంగా దివి అలివేలమ్మ ను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు 25 మంది మహిళలు నూతనంగా పార్టీ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. గుంటూరు నగరంలో 33వ డివిజన్ వాస్తవ్యులు శ్రీమతి దివి అలివేలమ్మ ఆధ్వర్యంలో నూతనంగా 25 మంది మహిళలు మరియు 100 పైగా యువత పార్టీలోకి చేరటం చాలా సంతోషకరం. మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మా పార్టీలో వీరమహిళలకు చాలా ప్రాధాన్యత కల్పించారు, వీరికి సముచిత గౌరవం కల్పించారు. అదే స్ఫూర్తితో మా జిల్లాలో కూడా ప్రతి ఒక్క మహిళకు ప్రాధాన్యతనిస్తూ వారికి సముచిత గౌరవం కల్పిస్తున్నాము. సుమారు 25 మంది గృహిణులు పొన్నగంటి ధనలక్ష్మి, ఇమ్మడి శకుంతలాదేవి, శివాలశెట్టి నాగలక్ష్మి, తన్నీరు సుజాత, కణతం ధనలక్ష్మి, పార్వతి, ప్రేరణ మల్లేశ్వరి, దొడ్డు మంగమ్మ, శేషాని వీరమ్మ, మలిశెట్టి కుమారి, ఇమ్మడి శైలుష, ఇమ్మడి కోటేశ్వరమ్మ, హారిక, ఉగ్గిరాల శారద, చందు భూలక్ష్మి, శారదా, తన్నీరు పద్మావతి, ఐలం సుభాషిని, పొన్నగంటి ఉషారాణి, కుంట విజయమ్మలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి అలాగే పవన్ కళ్యాణ్ గారు చేసే మంచి పనులను గమనించి మేము కూడా పవన్ కళ్యాణ్ గారి బాటలోనే నడవాలని వారు తలచి ఇలా జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషకరమని తెలుపుతున్నాను. జనసేన పార్టీకి వెన్నుముకల నిలబడుతున్న మా వీర మహిళలు అందరికీ నా నమస్కారాలు తెలుపుతూ భవిష్యత్తులో మన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చేసేవరకు మనమంతా కష్టపడి పార్టీకి పనిచేయాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడప మాణిక్యాలరావు నారదాసు రామచంద్ర ప్రసాద్, కార్పొరేటర్లు: దాసరి లక్ష్మి, యర్రంశెట్టి పద్మావతి, శిఖా బాలు, నాగం అంకమ్మారావు, చింతకాయల శివ, మదులాల్, ఇమ్మడి రామకృష్ణ, చిదంబరం, నెల్లూరు రాజేష్, తన్నీరు గంగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: పాటంశెట్టి సూర్యచంద్ర

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం: చిన్నచిన్న అర్థం లేని కారణాలతో పంతాలు పట్టింపులు ఈగోలకు వెళ్లడం వలన కష్టానికి తగ్గ ఫలితం ఉండదని స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుకూలంగా అందరితో కలిసి మెలిసి ఐకమత్యంగా చేయి చేయి కలుపుకుంటూ వెళ్లే వారందరూ జనసేన పార్టీలో నాయకులు అవ్వడానికి చాలా ఎక్కువ అవకాశాలు ఉంటాయని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర జనసైనికులు అందరికీ అవగాహన కల్పించారు. వ్యవస్థ మార్పు కోసం స్థాపించిన జనసేన పార్టీ దిన దినాభివృద్ధి చెందాలన్నా, శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలన్నా జనసైనికులు అందరూ ఐకమత్యంగా జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023

# నా సేన కోసం నా వంతు..!

## ఒక్కసారి ఆలోచించు సైనికా..!

అధినేత బలంగా ప్రజలలోకి వెళ్ళాలంటే పార్టీ ఆర్థికంగా బలపడాలి.
పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు లక్ష మంది నెలకు
రూపాయలు 100/- డొనేట్ చేస్తే కోటిరూపాయలు అవుతుంది.
అధినేత చేస్తున్న మహాయజ్ఞానికి నీ సహకారం చాలా అవసరం.

జనసేన కోసం విరాళాల కార్యక్రమ విధానము మరియు ఉద్దేశ్యం:

1. ప్రస్తుతమున్న ఓటుకు నోటు సంస్కృతి నుంచి ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ కోసం ముందుకొచ్చి నోటిచ్చి మరియు ఓటేసే ఒరవడికి నాందిగా...
2. ఈ కార్యక్రమంలో కలిసొచ్చే ప్రతీ జనసైనికుడు, వెచ్చించగలిగినంత మొత్తాన్ని ప్రతీ నెల పార్టీ అకౌంట్ కి

**To Donate: https://janasenaparty.org/donations**

**Beneficiary Name: JanaSena Party**
**Beneficiary Account No:30061010011894**
**Beneficiary Address : Plot NO-12, Road NO-72, Prashashan Nagar , Jubilee Hills, Hyderabad, Telangana -500033.**
**Beneficiary Bank Name and Address: Canara Bank, Banjara Hills, Hyderabad**
**IFSC Code: CNRB0013006**
**Canara Bank SWIFT Code: SYNBINBB122**

పంపించి, విరాళం రశీదు ఈ Facebook JANASENA donors group
Post your Donation Screenshot here:
https://m.facebook.com/groups/276587764898580/?ref=share
మరియు JANASENA donors WhatsApp communityలో మీ అసెంబ్లీ నియోజకవర్గ గ్రూప్‌లో కూడా షేర్ చేయండి. (WhatsApp communityలో చేరడానికి Facebook group admin కి ping చెయ్యండి)

3. ఈ విరాళాల వివరాలన్నిటిని క్రోఢీకరించి ప్రచురించడం జరుగుతుంది. దానివలన ఉపయోగమేమిటంటే,

* ₹100 లు ఇచ్చిన జనసైనికుడికి కూడా ఎంత పెద్దమొత్తంలో తను బాగస్వామో తెలుస్తుంది.
* అదేవిధంగా, నేనిచ్చే తక్కువమొత్తం పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందిలే అని వదిలేయకుండా, మద్దతు కొనసాగించే విధంగా ప్రోత్సహించడం.
* జనసైనికులందరు కలిసికట్టుగా కృతనిశ్చయంతో పనిచేస్తే దాని ప్రభావమెంతనేది తెలియజేయడము.

శతఘ్ని న్యూస్ జనగళమే మా గళం

ప్రపంచ దేశాల NRI కలయిక JSP GLOBAL TEAM

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 18 ఆగస్టు 2023






DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)






JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam